


TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :72 శుక్రవారం 12 జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad,




02



## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

### మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.



## బెంగాల్‌లో భారీ అగ్నిప్రమాదం..

# 4,000 ఈవీఎంలు దగ్ధం..

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.
బెంగాల్‌లో భారీ అగ్నిప్రమాదం.. 4,000 ఈవీఎంలు దగ్ధం..పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీ[illegible] వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది 'అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి (ఖశీశ్రీస్ఘు టఱతీవ జుఎవీ ఖుఎశ్ఘుస్త్రవ). ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుంది' అని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు.



## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

### - దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా

### - విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

**సిద్దిపేట,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్ రావు విమర్శించారు.



## సామాజిక వెనకబాటుకు విద్యలేమి

- దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది
- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

**న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

- రసాయన పంటలతో రకరకాల రోగాలు
- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.



## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

### భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

### రవాణ్యామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు.

## అద్దె భవనాలకు ఇక స్వస్తి



- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ల్గ÷దరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిధిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

### మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

**రసాయన పంటలతో రకరకాల రోగాలు**

**రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్**

**కరీంనగర్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

**దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా**

**విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు**

**సిద్దిపేట,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

**మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

మొదటిపేజీ తరువాయి

## పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు..

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు

పశ్చిమాసియా లో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఇవాల్టి ట్రేడింగ్‌లో భారత ఈక్విటీ మార్కెట్‌లు నష్టాలతో ముగిశాయి. ఇరాన్ పై అమెరికా తన సైనిక చర్యను తీవ్రతరం చేసిందనే వార్తలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీనపడింది. రోజంతా ఒడుదొడుకులకు లోనైన సూచీలు చివరికి నష్టాలు మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్లు నష్టపోయి 73,832.55 వద్ద, నిఫ్టీ 53.35 పాయింట్లు తగ్గి 23,161.60 వద్ద ముగిశాయి.ఇరాన్‌కు తగినంత సమయం ఇచ్చినా చర్చలకు రాలేదని, ఇప్పుడు పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై తీవ్రంగా దాడి చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో మార్కెట్లలో ఆందోళన పెరిగింది. దీనికి తోడు అమెరికా దాడుల తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామంతో ప్రపంచ చమురు సరఫరాకు అంతరాయం కలుగవచ్చని, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈరోజు ట్రేడింగ్‌లో బ్రాడర్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి మరింత ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.81 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.67 శాతం చొప్పున పతనమయ్యాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్, కెమికల్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మరోవైపు నిఫ్టీ మీడియా, ప్రైవేట్ బ్యాంక్, ఫార్మా సూచీలు మార్కెట్లకు మద్దతుగా నిలిచి నష్టాలను కొంతమేర తగ్గించాయి. మరోవైపు డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రెండు రోజుల లాభాల తర్వాత రూపాయి విలువ పడిపోయింది.

మొదటిపేజీ తరువాయి

# సామాజిక వెనకబాటుకు విద్యలేమి

నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్-2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

మొదటిపేజీ తరువాయి

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ

- రైతు డిస్కం పేరుతో
- **ఉచిత విద్యుత్‌కు మంగళం**
- **ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం**
- **రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం**
- **నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత**

**నల్గొండ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

**ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## పెనుకొండ లో క్రీడాకారులు, ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా

# బహుమతుల ప్రదానం

**శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 11(హైదరాబాద్ మిర్రర్):**

పెనుకొండ పట్టణంలోని అఫీషియల్ క్లబ్ ఘనగిరి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, అలాగే పెనుకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి సవితమ్మ, వారి కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అఫీషియల్ క్లబ్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలి : మాధరి రమేష్

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**



వర్షాకాలం నేపథ్యంలో వర్షం సమయంలో ఎక్కడెక్కడ రోడ్లపై నీరు నిల్వ ఉంటుందో ఆ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మరియు హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాదరి రమేష్, విజయకుమార్. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జిహెచ్ఎంసి 58,60వ డివిజన్లో పరిధిలోని బాలాపూర్ చౌరస్తా, విశాల్ మార్ట్, చందనం చెరువు, ఎస్వైఆర్ కన్వెన్షన్ పరిసర ప్రాంతాలలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందని, వర్షాల నేపథ్యంలో రోడ్లపై నీరు నిలువతో వానదారులకు మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పర్యటించడం జరిగిందని, రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు మాధరి రమేష్ తెలిపారు.

# ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక

**మంగపేట,జూన్11,హైదరాబాద్ మిర్రర్**

మంగపేట మండల ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షునిగా కటుకూరి సాంబాశివ రావు (నవ తెలంగాణ ), ప్రధాన కార్యదర్శిగా ఇప్పలపల్లి రమేష్ (వి 6 వెలుగు ), ఉపాధ్యక్షులు గా జానపట్ల జయరాజు (తెలంగాణ క్రాంతి ), కోశాధికారి గా ఉగ్గుమల్ల గణేష్ (కానుక ), ప్రచార కార్యదర్శి గా తాళ్లూరి మధుకర్ (ప్రజాపక్షం )గౌరవ సలహా దారులు గా ధర్మపురి శ్రీనివాస్ (సాక్షి ), పోలసాని శ్రీనివాస్ రెడ్డి (విశాల తెలంగాణ ), ఈసంపల్లి సురేందర్ (డిడి 9వార్త ), మైపా శంకర్ (పీపుల్స్ ఎంకౌంటర్ ), పరికి శ్రీనివాస్ (ఆర్గాన్ న్యూస్ )లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల సాధన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు స్నేహ కుమార్, గడ్డం ప్రశాంత్, అజరుద్దీన్, యాసం హరీష్, కోడెం నరేష్, బోడ ప్రవీణ్, చిట్యాల రాజశేఖర్,అచ్చ మహేష్, నూతి వెంకటేశ్వర్లు, సామల సాంబాశివ రావు, గుగ్గిళ సురేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మునుగోడు జూన్ 11:(హైదరాబాద్ మిర్రర్)**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై కొంతమంది నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని దాసరి గణేష్ యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకుడు జక్కలవారిగూడెం 5వ వార్డ్ మెంబర్ గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఎన్నికై నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలు అసభ్యకర వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు ప్రజాస్వామ్యంలో విమర్శలు సమాజమే అయినప్పటికీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడడం సరికాదన్నారు ఎమ్మెల్యే గౌరవాన్ని దెబ్బతీస్తే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఎటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ప్రజలు గమనిస్తున్నారని ఆయనపై చేసే నిరధర ఆరోపణలను ప్రజలు నమ్మారని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.

# నవారు మల్లారెడ్డి కృషితోనే రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్లో సిసి రోడ్ల నిర్మాణానికి జిహెచ్ఎంసి సాధారణ నిధులతో మంజూరైన నిధులతో చేపట్టే పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి తో కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యటించడం జరిగింది. కాలనీ లోని రోడ్ల పరిస్థితిపై నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కేఎల్ఆర్ ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారని అందుకుగాను కాలనీ అసోసియేషన్ తరపున నవర్ మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



## బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు నా మద్దతు ఎల్లప్పుడు ఉంటుంది

### బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్, జూన్ 11 (హైదరాబాద్ మిర్రర్) :**

బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈనెల 16వ తేదీన సుందరయ్య కళా నిలయంలో నిర్వహించనున్న బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను గురువారం మాజీ కార్పొరేటర్ నివాస కార్యాలయంలో బ్యాండ్ కళాకారులు, యజమానుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వివాహ, ఇతర శుభకార్యలతో పాటు వివిధ బోనాల పండుగ తదితర శుభకార్యాలే కాకుండా అంతిమయాత్ర లాంటి ప్రతి కార్యక్రమాలలో బ్యాండ్ కళాకారులు నిత్యవసరంగా మారారని అన్నారు. నిత్యం ప్రజలలో మమేకమై వారి శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న బ్యాండ్ కళాకారుల పట్ల పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని అన్నారు. ముఖ్యంగా వారి ప్రధాన డిమాండ్ లైన పోలీస్ కేసులు, బ్యాండ్ సీజ్ చేయడం, శబ్ద కాలుష్యం లాంటి పై కేసులు, తదితర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అంగీకరించి వారికి మద్దతుగా నిలవవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, బ్యాండ్ కళాకారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ రాచర్ల శేఖర్, ఉపాధ్యక్షులు మైముద్ కాజ మియా, హరీష్, గోపాల్, నాగేందర్, గణేష్, కాశయ్య, గిరీష్, రహీం, హరీష్, బసవరాజ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క చొరవతో అంగన్వాడీ పోస్టుల భర్తీ

**మంగపేట, జూన్11,హైదరాబాద్ మిర్రర్**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంత్రి ధనసరి సీతక్క కృషి,చొరవతో రాష్ట్రంలో దశాబ్ద కాలంగా ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కాలనీ గ్రామంలో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అంగన్వాడీ టీచర్లతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని త్వరలోనే అంగన్వాడి కేంద్రాల ఆయా పోస్టులను తమ ప్రభుత్వం భర్తీ చేస్తుందని తెలిపారు. మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో ఐసిడిఎస్ లో మరిన్ని పథకాలు సేవా కార్యక్రమాలు రాబోతున్నాయని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా మంత్రి సీతక్క సహకారంతో అంగన్వాడీలు ఆధునికరించబడుతున్నాయని సాంబశివరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాల బాలికలకు ప్రభుత్వం నుంచి అందించే మెనూ పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించాలని స్థానిక అంగన్వాడీ టీచర్లకి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, స్థానిక అంగన్వాడి టీచర్ లక్కీ సుమలత,జక్క వజ్రం స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్.మైనుద్దీన్, ధూళిపాల బాలకృష్ణ,డబ్బుల లక్ష్మయ్య,దొడ్డ భాస్కర్ స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు..



## విద్యార్థులకు ఆత్మ రక్షణలో శిక్షణ అందిస్తున్న సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్

### ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందివ్వడం అభినందనీయం

### పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 11 (హైదరాబాద్ మిర్రర్) :**

విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణ పెంపొందించే విధంగా మార్షల్ ఆర్ట్స్ ను శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్, బ్లాక్-బి, రోడ్ నెం.1 ఆవరణలో కట్సుకి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే, కుంగ్ఫు, కర్ర సాము, నన్చక్ తదితర ఆత్మరక్షణ విద్యల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికీ సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ఈ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను సీతా అయ్యర్ సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆత్మరక్షణ తోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలను వీక్షించిన అతిథులు వారి ప్రతిభను అభినందిస్తూ, ఇటువంటి శిక్షణలు యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరింత మంది చిన్నారులు, యువత, మహిళలు ఈ శిక్షణ తరగతుల్లో చేరి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని తమ జీవితంలో ఉపయోగించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. జీవన్ సూర్య, సీనియర్ మార్షల్ ఆర్ట్స్ ప్రతినిధులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**కుత్బుల్లాపూర్, జూన్ 11 (హైదరాబాద్ మిర్రర్) :**

టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల, రిజల్ట్ కోసం డైరెక్ట్ లింక్స్

**హైదరాబాద్, జూన్ 8(హైదరాబాద్ మిర్రర్)**

తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. గురువారం (జూన్ 11న) ఉదయం ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఫస్టియర్, సెకండియర్ సంబంధించిన సాధారణ (జనరల్), ఒకేషనల్ కోర్సుల ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ఇటీవల జరిగిన సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.80 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ బోర్డు ఈ ఫలితాలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే విడుదల చేసింది. పరీక్షలు రాసిన విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలు చెక్ చేసుకోవాలని సూచించారు. తమ హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవాలి. మార్కుల షీట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీన ప్రారంభమై 28న ముగిశాయి. అయితే కాలేజీలలో ప్రవేశాలు, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని రిజల్ట్స్ త్వరగా విడుదల చేశారు.

# సింగరేణి బకాయిల విడుదల తేదీపై స్పష్టత ఇవ్వాలి

## ఐక్య పోరాటాలతోనే కార్మిక సమస్యలకు పరిష్కారం : సీఐటీయూ నాయకుడు ఎస్. వెంకటస్వామి



**శ్రీరాంపూర్,జూన్ 11: హైదరాబాద్ మిర్రర్**

ఈ నెల 13,14 తేదీలలో గోదావరిఖనిలో జరగనున్న అఖిల భారత బొగ్గు కార్మిక సమాఖ్య సన్నాహక కార్యవర్గ సమావేశాల గోడపత్రాన్ని ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ శాఖ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ,కోల్‌బెల్ట్ ప్రాంతానికి రానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు సంబంధించిన బకాయిల చెల్లింపు తేదీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సొంతింటి కల పథకం, భత్యాలపై ఆదాయపు పన్ను మినహాయింపు వంటి అంశాలపైనా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక నియమావళిని ఆసరాగా చేసుకుని వేతన మండలిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గోదావరిఖనిలో జరిగే సమావేశాల్లో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి మెరుగైన వేతన మండలి సాధనకు ఉమ్మడి పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు.కార్మిక నియమావళి రద్దు,ఇంధన రంగాన్ని ఏకం చేయడం,కోల్ ఇండియా, సింగరేణి సంస్థల పరిరక్షణ వంటి అంశాలపై కీలక తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో నెలకొన్న సమస్యలపై స్పందిస్తూ, కార్మిక సమస్యలన్నింటికీ ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అయితే కార్మికులను, కార్మిక సంఘాలను మోసం చేసే విధంగా కొన్ని సంఘాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.కార్మిక కమిషనర్ నిర్వహించిన ఎన్నికల ద్వారా ఏర్పడిన గుర్తింపు కాలపరిమితి ముగిసిన తర్వాత సమ్మె నోటీసు ఇవ్వడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.ఇంతకాలం సమ్మె నోటీసు ఇవ్వకుండా,ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం ఐక్య పోరాటాల స్ఫూర్తిని దెబ్బతీసే చర్యేనని అన్నారు.ప్రతి స్థాయి సమావేశాల అనంతరం యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని ప్రకటిస్తూ,ఎన్నికల సమయంలో మాత్రం ఒంటరిగా సమ్మె నోటీసు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సమంజసం కాదని విమర్శించారు.ఇటీవల ఆర్టీసీలో అన్ని కార్మిక సంఘాలు కలిసి చేపట్టిన పోరాటాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఒప్పందాల ప్రకారం కార్మికులకు రావలసిన హక్కుల విషయంలో రాజకీయ జోక్యంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ, యాజమాన్య అనుకూల సంఘాలు గొప్పల కోసం పోటీపడటం విచారకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి బద్రి,సహాయ కార్యదర్శి చీకటి వంశీ,ఉపాధ్యక్షుడు లింగాల సత్యనారాయణ,నిర్వాహకుడు చైతన్య రెడ్డి,సామాజిక మాధ్యమాల బాధ్యులు కలవల శ్రీనివాస్,కోడిమల్ల శ్రీనివాస్, సాదుల ప్రశాంత్ తదితర గని కార్మికులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెరువు గ్రామసభను రాత్రి సమయంలో నిర్వహించడం ఏంటని ప్రశ్నించిన గ్రామ యువకులు

## పొంతన లేని సమాధానం చెప్పిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 11(హైదరాబాద్ మిర్రర్):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలఅల్లందేవిచెరువు గ్రామంలో గ్రామ సభ సమయం 10-06-2026 రోజున మధ్యాహ్నం 2:00 గంటలకి అని చెప్పి, రాత్రి సమయంలో సుమారు 8:00 గంటలకి నిర్వహించడం ద్వారా, ఆ సమయంలో ప్రజల ఎవరు హాజరు కాలేకపోయారని, గ్రామసభ ఈ సమయం నిర్వహించడం ఏంటని గ్రామ యువకులు అక్కడ ఉన్నటువంటి అధికారులను, ప్రశ్నించగా , పొంతనని సమాధానం చెప్పడం జరిగిందని ఆ గ్రామ యువకులు వాపోయారు. సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని, అల్లందేవిచెరువు గ్రామపంచాయతీకి, తగిన సహకారం అందిస్తూ, అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ యువకులు గురువారం రోజున, నారాయణపురం ఎంపీడీవో లేనిపక్షంలో కార్యాలయం ఉన్న అధికారికి, అల్లందేవిచెరువు యువకులు వినతిపత్రం అందజేశారు.

# కారు చక్రాల కింద పడి మూడేళ్ల బాలుడు మృతి

## - కంపెనీ ముందు కుటుంబ సభ్యుల ఆందోళన..

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**



మైలర్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కారు చక్రాల కింద పడి శివం (3) అనే బాలుడు దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు విజయ్ నేహా పాలిమర్స్ కంపెనీకి చెందిన కారు ఈ ప్రమాదానికి కారణమైనట్లు తెలిసింది. ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురైన బాలుడి కుటుంబ సభ్యులు, బంధువులు కంపెనీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న మైలర్‌దేవ్‌పల్లి పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. బాలుడి మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తూ విచారణ కొనసాగిస్తున్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఆధునిక సదుపాయాల విస్తరణ

## - ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత - పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**




తెలంగాణ పోలీస్ అకాడమీ లో ఉద్యోగులు, శిక్షణార్థులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్ట్ ప్రారంభించారు. ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ అకాడమీ మరో ముందడుగు వేసింది. అకాడమీ ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్ స్టాప్‌ను ప్రారంభించారు. ఉద్యోగులు, శిక్షణార్థులు, కుటుంబ సభ్యులు మరియు సందర్శకుల రాకపోకలకు అనుకూలంగా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం మూడు నుంచి నాలుగు ట్రిప్పులు నడిచేలా ఏర్పాట్లు చేశారు. వర్షం, ఎండ నుంచి రక్షణ కల్పించే ఆధునిక నమూనాలో బస్ స్టాప్ నిర్మించారు. అలాగే అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన స్టేజ్‌ను ప్రారంభించారు. ఈ వేదిక ద్వారా పరేడ్లు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని డైరెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్-2026లో 142 మంది పిల్లలు పాల్గొని యోగా, చెస్, కంప్యూటర్, డాన్స్, డ్రాయింగ్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాల్లో శిక్షణ పొందారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, అందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఉద్యోగుల చిన్నారుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన "చిన్నారి" క్రెచ్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం 15 మంది చిన్నారులు ఈ కేంద్రంలో సేవలు పొందుతున్నారు. అక్షరాలు, సంఖ్యలు, రైమ్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, శారీరక వ్యాయామాలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా చిన్నారుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఉద్యోగులు, శిక్షణార్థులు మరియు వారి పిల్లల విజ్ఞానాభివృద్ధి కోసం నిర్వహిస్తున్న "తరంగజ్యోతి" కార్యక్రమంలో ఇంగ్లీష్, మ్యాథ్స్, చెస్, కంప్యూటర్, సైన్స్ వంటి అంశాల్లో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల ద్వారా ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నారు. ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ, మంత్రిత్వ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగుల సౌకర్యార్థం అకాడమీలో ఆధునిక క్యాంటీన్, స్టోర్‌ను ఏర్పాటు చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచుతున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష్ బిష్ట్ మాట్లాడుతూ, ఉద్యోగుల శ్రేయస్సు, కుటుంబ సంతోషం, సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా అకాడమీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. శిక్షణలో నాణ్యతతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇవ్వడం తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డిపో మేనేజర్ రఘు, డిప్యూటీ డైరెక్టర్లు మురళీధర్, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, వేముల శ్రీనివాసరావు, రాంబాబు, డీఎస్పీలు సతీష్, ఆదూరి శ్రీనివాసరావు, తిరుపతి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మరియు అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# మణికొండలో ఉచిత నేత్ర వైద్య శిబిరం - జూన్ 13న నిర్వహణ

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**




తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, సాయిరామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, భారత వికాస్ పరిషత్ జిజాభాయ్ శాఖ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, శ్రీధరీయం ఐ ఆఫ్ ఆయుర్వేద & పంచకర్మ క్లినిక్స్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరం జూన్ 13, 2026 శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తానాషా నగర్‌లోని హుడా కాలనీ, లోటస్ స్కూల్ వెనుక ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వహించబడుతుంది.శిబిరంలో కంటి సంబంధిత పరీక్షలతో పాటు కీళ్ల నొప్పులు, ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన ఇతర ఆరోగ్య సమస్యలపై నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆయుర్వేద మందులపై సూచనలు అందించనున్నారు.తానాషా నగర్, శ్రీ భాగ్యలక్ష్మి కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, సాయిరామ్ కాలనీ ప్రాంతాల నివాసితులు, సీనియర్ సిటిజన్లు మరియు ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, సాయిరామ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, భారత వికాస్ పరిషత్ జిజాభాయ్ శాఖ, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అగ్నిప్రమాదం-పలువురు అధికారుల బదిలీ

**విశాఖపట్టణం,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల చోటుచేసుకున్న భారీ ప్రమాదం నేపథ్యంలో యాజమాన్యం కీలక చర్యలు చేపట్టింది. ప్రమాదం అనంతర పరిణామాల నిర్వహణలో లోపాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో పలువురు సీనియర్ అధికారులపై బదిలీ వేటు పడింది. ముగ్గురు జనరల్ మేనేజర్లు , నలుగురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు బదిలీకి గురయ్యారు. వీరిలో కొందరిని హెచ్‌ఆర్ , టౌన్‌షిప్ మెయింటెనెన్స్ వంటి విభాగాల నుంచి ఉత్పత్తి విభాగాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ బదిలీ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వచ్చినట్లు సమాచారం. ప్రమాదం తర్వాత పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమయ్యారనే అభిప్రాయంతోనే యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై కార్మిక సంఘాలు కూడా స్పందించాయి. ప్రమాదం అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను అధికారులు సక్రమంగా హ్యాండిల్ చేయలేక పోయారని, అందుకే ఈ బదిలీలు జరిగాయని యూనియన్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, యాజమాన్యం నుంచి ఈ బదిలీలపై అధికారిక వివరణ ఇంకా వెలువడలేదు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి నివేదిక, అంతర్గత విచారణ ఫలితాలు వెలుగులోకి వచ్చిన తర్వాత మరిన్ని పరిపాలనా చర్యలు ఉండే అవకాశముందని పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..

## - ఉద్యోగం పేరుతో మోసం.. అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

## - రూ.70 వేల నగదు, బంగారు పుస్తెలు, కారు స్వాధీనం

## - మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల చాకచక్యం

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**

సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌ల ద్వారామహిళలను లక్ష్యంగా చేసుకుని ఉద్యోగాల పేరుతో మోసాలు, దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 70 వేల నగదు, బంగారు మంగళసూత్రం, టయోటా ఎటియోస్ కారు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, కట్టేదాన్ పద్మశాలీ పురానికి చెందిన ఓ మహిళకు ఇన్‌స్టాగ్రామ్, డేటింగ్ యాప్ ద్వారా పాండురంగారావు అలియాస్ సన్నీ నాయుడు పరిచయం అయ్యాడు. తాను ప్రముఖ సినీ నిర్మాత కుమారుడినని, పెద్ద సంస్థలో ఎండీగా పనిచేస్తున్నానని నమ్మించి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాడు. ఈ క్రమంలో అత్యవసరంగా డబ్బు కావాలని చెప్పి రూ. 7,500 తీసుకున్నాడు.అనంతరం మహిళ ఇంటికి వెళ్లి ఉద్యోగం విషయమై మాట్లాడుతుండగా, ఆమె నీళ్లు తీసుకురావడానికి వెళ్లిన సమయంలో బంగారు మంగళసూత్రాన్ని దొంగిలించి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన నిందితులు కుడుముల పాండురంగారావు అలియాస్ సన్నీ నాయుడు (ఆంధ్రప్రదేశ్) పెరియన్నన్ అలియాస్ కుమార్ (తమిళనాడు) వారి వద్ద నుంచి 2 బంగారు పుస్తెలు, 2 బంగారు గుండ్లు, రూ. 70 వేల నగదు, టయోటా ఎటియోస్ కారు, గోల్డ్ లోన్ రశీదు, మూడు మొబైల్ ఫోన్లు, ఏటీఎం, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన చంద్రాయణగుట్ట ఏసీపీ ఎ.సుధాకర్, మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, డీఐ మక్బూల్ అలీ, క్రైమ్ సిబ్బందిని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



# ఉపాధి హామీ పనులపై కూలీల సంతృప్తి

## మరికల్ గ్రామంలో కూలీలతో

## అభిప్రాయ సేకరణ - ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న....

చౌడాపూర్, (హైదరాబాద్ మిర్రర్)ప్రతినిధి, జూన్,11,2026,

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మరికల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద కొనసాగుతున్న పనుల సందర్భంగా కూలీలతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తమ అనుభవాలను పంచుకున్నారు.పనిస్థలంలో తాగునీరు, ప్రథమ చికిత్స కిట్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని కూలీలు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు పనులు పూర్తి చేసుకుని, పరస్పర సహకారంతో ఆనందంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.గ్రామస్తులంతా ఒకే చోట కలిసి పనిచేయడం వల్ల ఐక్యత, సమానత్వ భావనలు పెంపొందుతున్నాయని, గ్రామంలో సత్సంబంధాలు మరింత బలపడుతున్నాయని కూలీలు అభిప్రాయపడ్డారు. తాము చేసిన పనులకు సంబంధించిన వేతనాలు సకాలంలో నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండటంతో ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా దోహదపడుతోందని ఈ సందర్భంగా పలువురు కూలీలు పేర్కొన్నారు.





# అనుమానమే పెనుభూతమై... కాల్చి చంపాడు

హైదరాబాద్, జూన్ 11(హైదరాబాద్ మిర్రర్)

భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఓ భర్త దారుణానికి పాల్పడ్డాడు. అత్యంత కిరాతకంగా ఆమె తలపై తుపాకీతో కాల్చి చంపాడు. ఈ హత్యకు అతడు దాదాపు 8 నెలల కిందటే ప్లాన్ చేశాడు. అందుకోసం ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ప్రత్యేకంగా తుపాకీని కూడా తెప్పించుకున్నాడు. కాల్పులు జరిపి హత్య చేయడానికి గన్ ఫైరింగ్ ప్రాక్టీస్ కూడా చేశాడు. చివరకు బుధవారం తెల్లవారుజామున భార్యపై కాల్పులు జరిపి హత్యచేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటుచేసుకుంది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మల్కాజిగిరి మారుతీనగర్‌కు చెందిన దామెర అరుణ్‌కుమార్(49) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయనకు 2002లో స్వర్ణలత అనే మహిళతో వివాహమైంది. అయితే 2017లో జరిగిన ఒక ప్రమాదంలో కుమార్తె చనిపోవడం, అంతకుముందే భార్య క్యాన్సర్ బారిన పడటంతో అరుణ్‌కుమార్ తన భార్య సోదరి అయిన నిషారాణి(38)కి దగ్గరయ్యాడు. ఆమెను హోటల్లో ఉంచి తరచుగా వెళ్లి కలుస్తుండేవాడు. ఈ విషయం తెలిసి భార్య స్వర్ణలత భర్తను వదిలేసి ఇంటి నుంచి వెళ్లిపోయింది.ఈ క్రమంలో 2022లో నిషారాణిని యాదగిరిగుట్టలో రెండో వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్ల పాటు వీరి కాపురం బాగానే సాగినప్పటికీ, ఆ తర్వాత నిషారాణిపై అరుణ్‌కుమార్‌కు అనుమానం మొదలైంది. ఆమె ఎప్పుడూ తన బంధువులతో ఫోన్ మాట్లాడుతోందని అనుమానం పెంచుకుని, శారీరకంగా వేధించాడు. భర్త వేధింపులు తట్టుకోలేక ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది.ఎలాగైనా నిషారాణిని హత్య చేయాలని రియల్టర్ అరుణ్‌కుమార్ భావించాడు.. 2025 నవంబరులో తన ఫ్రెండ్ మహమ్మద్ అబ్బు సహాయంతో మీర్ ముజమ్మిల్, సల్మాన్ అనే వ్యక్తులను సంప్రదించాడు. వారి ద్వారా ఈ ఏడాది జనవరిలో బిహార్ నుంచి ఒక తుపాకీని తెప్పించుకున్నాడు. హైదరాబాద్ శివార్లలో ఆ తుపాకీతో కాల్పులు కూడా ప్రాక్టీస్ చేశాడు. అయితే, మార్చి రెండోవారంలో అంబర్‌పేటలో జరిగిన వాహన తనిఖీల్లో తుపాకీతో సహా పోలీసులకు చిక్కడంతో జైలుకు వెళ్లాడు. భర్త జైలు పాలు కావడంతో నిషారాణి తిరిగి తన పుట్టింటికి వెళ్ళిపోయింది.జైలుకు వెళ్లిన నెల రోజులకే బెయిల్‌పై బయటకు వచ్చిన అరుణ్‌కుమార్ రెండో భార్యను హత్య చేయాలని ప్లాన్ మొదలుపెట్టాడు. మళ్లీ బిహార్ నుంచి మరో తుపాకీని తెప్పించాడు. ఆ తర్వాత పెద్ద మనుషులతో మాట్లాడి, బంధువులను ఒప్పించి నిషారాణిని తిరిగి ఇంటికి తీసుకొచ్చాడు. బుధవారం (జూన్ 10న) తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన అరుణ్‌కుమార్, తను దాచిన తుపాకీ తీసి నిషారాణి తలపై 3 రౌండ్లు కాల్పులు జరపగా.. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. పక్కన గదిలో ఉంటున్న అరుణ్‌కుమార్ తల్లి కాల్పుల శబ్దాలు విని బయటకు వచ్చి చూశారు. జరిగిన దారుణంపై పోలీసులకు సమాచారం అందించారు.

# పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

## : ఏబీవీపీ...- గణేష్ నాయక్ డిమాండ్....

పరిగి,(హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,11,2026,

పరిగి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పరిగి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అంజయ్యకు ఏబీవీపీ పరిగి శాఖ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేనావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర మౌలిక వసతుల లోపంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి యూనిఫాంలు, పుస్తకాలు, బస్సు ఫీజులు, ప్రత్యేక ఫీజుల పేరుతో అధిక మొత్తాలను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో స్టేషనరీ, పుస్తకాల విక్రయాలను నిరోధించాలని కోరారు.విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును తప్పనిసరిగా అమలు చేయాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని గణేష్ నాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ పరిగి నగర ఖేల్ కన్వీనర్ మురళి, కళామంచ్ కన్వీనర్ మణికంఠ, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ నగేష్, వైఎస్ ఎంఈఓ శ్రీశైలం, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.



# వికారాబాద్ లో పండ్ల వ్యాపారులపై చర్యలు బాధాకరం

## వెంటనే ఫ్రూట్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

## బీఆర్ఎస్ నేత రాజేందర్ గౌడ్....

వికారాబాద్, (హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,11,2026,

వికారాబాద్ పట్టణంలో పండ్ల వ్యాపారులపై మున్సిపల్, పోలీసు శాఖలు చేపట్టిన చర్యలు బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్ అన్నారు. నిన్న రాత్రి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పండ్ల వ్యాపారులు జీవనోపాధిగా ఉపయోగిస్తున్న వాహనాలను తొలగించడం, వాటిని ధ్వంసం చేయడం, పండ్లను నష్టపరిచే విధంగా వ్యవహరించడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.పట్టణంలో పండ్ల వ్యాపారులకు ప్రత్యేక మార్కెట్ యార్డ్ లేకపోవడంతో వారు రోడ్ల పక్కన వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. చిన్న వ్యాపారుల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఫ్రూట్ మార్కెట్ యార్డ్‌ను ఏర్పాటు చేసి వ్యాపారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డ్ ఏర్పాటయ్యే వరకు పండ్ల వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సహకరించాలని, అవసరమైన నిబంధనలతో వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. చిన్న వ్యాపారుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో వ్యాపారులు కూడా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా రోడ్లను పూర్తిగా ఆక్రమించవద్దని రాజేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్రమబద్ధంగా వ్యాపారం నిర్వహించాలని సూచించారు.ప్రజల సౌకర్యాలు, చిన్న వ్యాపారుల జీవనోపాధి రెండింటినీ పరిరక్షించే విధంగా శాశ్వత పరిష్కారంగా ఫ్రూట్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం అత్యవసరమని ప్రభుత్వం, అధికారులను కోరారు. పేద, చిన్న వ్యాపారుల హక్కుల పరిరక్షణ కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని రాజేందర్ గౌడ్ స్పష్టం చేశారు.



# ఇచ్చిన హామీలన్నింటినీ సాధించాలనే సంకల్పం

## టి పి ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్

## - సర్పంచుల హక్కుల సాధనకై చైతన్య సదస్సును విజయవంతం చేయాలి



ఇటీవల గ్రామ ప్రజల ఆమోదంతో సర్పంచులుగా ఎన్నికైన మీరు గ్రామభివృద్ధిలో చైతన్యవంతులై, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలైన రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, కుల సంఘాల భవనాలు, విద్యాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి పై ఇచ్చిన హామీలన్నింటినీ సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తు,ఈ లక్ష్యాలను మరియు హామీలన్నీ సాధించడానికి సర్పంచులందరూ పార్టీలకు అతీతంగా ఏకమై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్దంగా మరియు న్యాయబద్ధంగా మనకు రావలిసిన నిధులు, విధులు, అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సర్పంచుల సమస్యల యొక్క సాధన కేవలం సర్పంచులందరూ సంఘటితంగా ఏకమైతేనే పనులు జరుగుతాయి అనే ఉద్దేశంతో ఈ యొక్క సర్పంచుల సంఘాన్ని 1995 సంవత్సరంలో శ్రీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘంగా స్థాపించబడింది.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చింపుల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సర్పంచుల సమస్యల పోరాటానికి తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ గా ఏర్పడడం జరిగింది.దాదాపు మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో సర్పంచుల హక్కుల కోసం పోరాడుతూ అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను చూపింది పంచాయతీరాజ్ వ్యవస్థ అని అన్నారు.వివిధ ప్రభుత్వాల నుంచి సర్పంచులకు అనుకులమైన జీఓలు, కోర్టు తీర్పులు, విధుల విడుదల సాధించడంలో ఈ సంఘం కీలక పాత్ర పోషించింది.నేడు ప్రజల చేత సర్పంచులుగా ఎన్నికైన మీరందరూ కూడా మీ సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఏకమై ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని మనవి చేస్తున్నాము. మన సమస్యల పరిష్కారమే ఎజెండగా 15 జూన్ 2026 సోమవారం నాడు ఉ॥ 10.30 ని॥లకు వికారాబాద్ జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సును విజయవంతం చేసి ఇతర జిల్లాల సర్పంచులకు కూడా మార్గదర్శకంగా, ఆదర్శంగా నిలపాలని ప్రెస్ మీట్ ద్వారా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ కోరడం జరిగింది.ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి , ఉపాధ్యక్షులు ఖమ్మం నరేంద్ర , ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిధార్థ , మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి , మాజీ ఎంపీపీ ల సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం , మాజీ జడ్పీటీసీల సంఘము రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనన్న , మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు మధుసూదన్ గుప్త , ప్రస్తుత రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు శివారెడ్డి మరియు మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు పాల్గొనగలరు..

# అదే పేరుతో మరో రెండు పార్టీలు కూడా

# కవితకు షాక్ తప్పదా?

హైదరాబాద్, జూన్ 11(హైదరాబాద్ మిర్రర్)

తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి రగిల్చి, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని తెలంగాణ రక్షణ సేన పేరుతో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల కవితకు ప్రారంభంలోనే ఊహించని చట్టపరమైన చిక్కులు ఎదురవుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ కొత్త పార్టీని ప్రకటించారు. అయితే, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రజాభిప్రాయం, అభ్యంతరాల కోసం పత్రికా ప్రకటన జారీ చేసిన తరుణంలో.. ఆమె ఎంచుకున్న ౨=ూ అనే సంక్షిప్త నామంపై ఈసీకి ఏకంగా 600 నుండి 700 వరకు భారీ సంఖ్యలో అభ్యంతరాలు రావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదాన్ని మరింత క్లిష్టంగా మారుస్తూ.. కవిత కంటే ముందే మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్రసామాజిక సేన అనే మరో ప్రాంతీయ పార్టీ కూడా ఇదే ౨=ూ అనే సంక్షిప్త నామంతో గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ మే మొదటి వారంలో పత్రికా ప్రకటనలు ఇవ్వగా.. సోలాపూర్ ఆధారిత పార్టీ అంతకంటే ముందే ఏప్రిల్ చివరి వారంలోనే జాతీయ దినపత్రికలలో నోటిఫికేషన్ ఇచ్చింది. వీటికి తోడు, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలో తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ , 'తెలంగాణ రాజ్య సమితి అనే రెండు చిన్న పార్టీలు నమోదై ఉండటం కవిత వ్యూహాలకు పెద్ద బ్రేక్‌గా మారింది. మరోవైపు, ఈ వ్యవహారంలో భారత్ రాష్ట్ర సమితి కూడా అధికారికంగా రంగంలోకి దిగి ఈసీకి లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది. గతంలో కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు ఉవ్వెత్తున సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర సమితి పేరే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచింది. ఈ పేరు ప్రజల మనస్సుల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఇప్పటికీ బలంగా నాటుకుపోయి ఉందని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. కేవలం మూడేళ్ల క్రితమే తాము జాతీయ రాజకీయాల కోసం టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పటికీ.. ఇప్పుడు హఠాత్తుగా అదే పేరును వేరే కొత్త శక్తులకు కేటాయిస్తే భవిష్యత్తు ఎన్నికల్లో ఓటర్లు తీవ్రంగా గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని, తద్వారా తమ పొలిటికల్ మైలేజ్ దెబ్బతింటుందని గులాబీ దళం గట్టిగా వాదిస్తోంది. ఈసీ నిబంధనల ప్రకారం కూడా రిజిస్టర్డ్ పార్టీల పేర్లను పోలిన గుర్తులను, పేర్లను కొత్త పార్టీలకు ఇవ్వకూడదనే నిబంధనను వారు గుర్తు చేస్తున్నారు.ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయం కవిత రాజకీయ భవిష్యత్తును శాసించనుంది. సాధారణంగా ఒకే రకమైన ఉచ్చారణ , ఒకే విధమైన అక్షరాలు ఉండి, ఓటర్లను అయోమయానికి గురిచేసేలా ఉంటే ఈసీ ఆ పేర్లను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుంది. ఒకవేళ ఈసీ గనుక ఈ 700కు పైగా వచ్చిన అభ్యంతరాలను, ముఖ్యంగా బీఆర్ఎస్ వాదనను పరిగణనలోకి తీసుకుని ౨=ూ అనే అబ్రివియేషన్‌ను తిరస్కరిస్తే.. కవిత మళ్లీ మొదటికొచ్చి తన పార్టీ పేరును, లోగోను పూర్తిగా మార్చుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయం వేదికగా కవిత టీఆర్ఎస్ ఈజ్ బ్యాక్ అంటూ క్యాడర్‌లో జోష్ నింపేందుకు, రాష్ట్రవ్యాప్త జెండా పండుగలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ అభ్యంతరాల పర్వం ఆమెకు పెద్ద రాజకీయ అగ్నిపరీక్షగా మారింది.

# 'ఇగ్నైట్' పేరుతో కొత్త స్కామ్‌కు తెరలేపిన క్యూనెట్ నిర్వాహకులు

హైదరాబాద్, జూన్ 11(హైదరాబాద్ మిర్రర్)

హైదరాబాద్ పోలీసులు సుమారు రూ. 5,000 కోట్ల భారీ ఆర్థిక మోసాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్నారు. 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న మనీ సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించి, నలుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. అమాయక ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేసేందుకు సిద్ధమైన ఈ ముఠా కుట్రను సీసీఎస్ పోలీసులు ముందే పసిగట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు.ఈ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సదరు సంస్థ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన కేవలం 18 రోజుల్లోనే పోలీసులు రంగంలోకి దిగి, పెను నష్టం జరగకుండా నివారించడం విశేషం.గతంలో నిషేధానికి గురైన క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ నెట్‌వర్క్‌ల నిర్వాహకులే 'ఇగ్నైట్' పేరిట ఈ సరికొత్త మోసానికి తెరలేపినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) దర్యాప్తులో వెల్లడైంది. గత మూడు దశాబ్దాలుగా ఈ ముఠా వరుసగా గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్, తాజాగా ఇగ్నైట్ రూపంలో వివిధ పేర్లతో ప్రజలను వంచిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు బాధితులు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. భారీస్థాయిలో ప్రజలు ఆర్థికంగా నష్టపోకముందే ఇలాంటి మనీ సర్క్యులేషన్ రాకెట్లను గుర్తించి, వాటిని నిర్మూలించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ సజ్జనార్ వివరించారు.

# సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్

## రాజ్యసభకు ఎంపి రాజీనామా ప్రకటన

## పార్టీని వీడిన ప్రకాశ్ చిక్ బరైక్

కోల్‌కతా,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం సుప్రీంకోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్

## నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.

# కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

## పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):



ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టీఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే '÷ఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

## కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి

న్యూఢిల్లీ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మిక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.

# గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ

## క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన చంద్రశేఖర్ రెడ్డి

హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది. గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా పార్టీ గెలవడం లేదని చెప్పారు. గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ.. కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం చెలరేగింది. వీరిద్దరూ రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ తనను తిట్టారంటూ షబ్బీర్ అలీ ఆరోపించారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు క్రమశిక్షణ కమిటీ ముందు చంద్రశేఖర్ హాజరయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరించారు. షబ్బీర్ ఆలీ తీరుతో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షబ్బీర్ అలీ ఆడియో వైరల్ అవుతోంది. దీనిపై కూడా క్రమశిక్షణ కమిటీకి చంద్రశేఖర్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

## డిఇవోలకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు

హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశర చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశర చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశిరచారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# సిబిఎస్ఇ ఆన్ స్క్రీనింగ్ లోపాలు బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు

## ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

కాన్పూర్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):

సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన ప్రక్రియలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి కూడా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ.. 'ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే, వేతనం నేను అనుకున్న దానికంటే తక్కువగానే ఉందని పేర్కొన్నాడు.

# ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

## 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జనార్

హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):



గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷-లలెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

# పరాకాష్టకు బిజెపి నీచ రాజకీయాలు

## ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు: జగ్గారెడ్డి

హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):



దేశంలో బీజేపీ నీచ రాజకీయం పరాకాష్టకు చేరిందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గడిచిన 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. విలువలను వదిలేసి, తీవ్ర దిగజారుడు రాజకీయాలకు పాల్పడు తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణెళి దీనికి తాజా ఉదాహరణ అని అన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని... బీజేపీ చేస్తున్న ఈ అన్యాయపు రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను అత్యంత అన్యాయంగా, నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఉన్న అసెంబ్లీ సంఖ్యాబలం ప్రకారం.. బీజేపీకి దక్కేది కేవలం రెండు రాజ్యసభ సీట్లు మాత్రమేనని.. కానీ.. ఎలాగైనా సరే కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ సీటును లాక్కోవాలనే కుట్రతోనే.. కావాలని మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేక, ఇలాంటి దొడ్డిదారి రాజకీయాలతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు జగ్గారెడ్డి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్. నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది. మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.

# కామారెడ్డి జిల్లాలో మిస్సింగ్ కలకలం

## తల్లీ ముగ్గురు బిడ్డల అదృశ్యం

## గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు

**కామారెడ్డి,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒకేసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పె÷–ళ్లైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించారు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పిల్లలను తీసుకుని బయటకు వెళ్లిన లయ తిరిగి రాకపోవడంతో.. భర్త, బంధువులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ప్రేమజంట కనిపిస్తే బెదిరించి దోపిడీ

## ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హన్మకొండ,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

ఏకాంతంగా ఉన్న లవర్సే వారి టా÷–గ్గ్గ÷ట్. ఎక్కడైనా ఒంటరిగా ప్రేమ జంట కనిపిస్తే చాలు దోపిడీలకు పాల్పడుతుంటారు. ప్రేమ జంటలను బెదిరించి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కాజీపేటకు చెందిన బౌరి పవన్ సింగ్, రవీందర్ సింగ్, సికిందర్ సింగ్ ముగ్గురు కలిసి ఈ నెల 7న ఉర్సు గుట్ట ప్రాంతంలో ఓ యువతి, యువకుడు బైక్‌పై వెళ్లడాన్ని గమనించారు. వారు ఏకాంతంగా గడుపుతుండా సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి డబ్బులు ఇవ్వకుంటే మీ తల్లిదండ్రులకు చెబుతామని బెదిరించారు. తమ దగ్గర డబ్బులు లేవని బతిమాలిన వినకుండా సదరు జంటపై దాడికి పాల్పడి చేతికి ఉన్న బంగారు ఉంగరాలు, గొలుసులు లాక్కున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. కాగా, వారి వద్ద దోచుకున్న సొత్తును విక్రయించేందుకు వరంగల్ వెళ్లగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు ఉంగరం, గొలుసులు, మూడు సెల్‌ఫోన్స్, బైక్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ స్వామి తెలిపారు.

# రొట్టెల పండుగకు భారీగా ఏర్పాట్లు

## మంత్రి పి. నారాయణ వెల్లడి

**నెల్లూరు,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

జిల్లాలోని బారా షహీద్ దర్గాలో నిర్వహించే రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. పండుగ సందర్భంగా ఏర్పాట్లపై గురువారం నెల్లూరులో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు బారా షహీద్ దర్గాలో రొ÷–టటెల పండగ జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఈ పండగకు దేశ విదేశాల నుంచి 16 లక్షల నుంచి 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈ రొ÷–టటెల పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. బారా షహీద్ దర్గాకు 415 సంవత్సరాల చరిత్ర ఉందని గుర్తు చేశారు. రొ÷–టటెలు పట్టుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని చెప్పారు. అందుకే ప్రతీ ఏడాది భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతోందన్నారు.క్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై చర్చించారు. అలాగే సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 24వ తేదీ లోపు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ఆఫీసర్‌ను తొలగించాలంటూ గిరిజనలు ధర్నా

**కొమురం భీం,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

కొమురం భీం జిల్లా జైనురు మండల కేంద్రంలోని ఎస్బీఐ ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదివాసి సంఘాల సార్ మేడిలు గురువారం బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్లవాయి సార్ మేడి గీడమ్ గణపత్ మాట్లాడుతూ గత ఆరునెలలుగా గిరిజన రైతులకు క్రాప్ లోన్ల విషయంలో స్థానిక బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ క్రాప్‌లోన్లను అడ్డుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

**హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాలపై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క కొత్త నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేపట్టిందని కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రజలు నివశిస్తున్న ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ తదితర అభివృద్ధి చేపట్టాలని, జనాలు లేని చోట పనులు చేయడం సరైనది కాదని సూచించారు.

# ఎపి మద్యం కేసులో ఇడి దూకుడు

## రాజ్‌కసిరెడ్డి, కారుమూరిల అరెస్ట్-పలుచోట్ల ఇడి ముమ్మర సోదాలు

**హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడు మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడిగా ఉన్న కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్దిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

## అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం

## వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పకోదు

## జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి

## మీనాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు

## వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం

## మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు

**హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**



ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.ంది.

# ఆరోగ్యశాఖలో ముగిసిన బదిలీల పక్రియ

## 157 కేడర్లలో 4,869 మంది ఉద్యోగుల బదిలీ

**హైదరాబాద్,జూన్11(హైదరాబాద్ మిర్రర్):**

రాష్ట్ర ఆరోగ్యశాఖలో భారీ స్థాయిలో చేపట్టిన బదిలీల పక్రియ విజయవంతంగా పూర్తయింది. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రభుత్వ వైద్య సంస్థల్లో మానవ వనరుల సమతుల్యతను కాపాడుతూ ప్రభుత్వం 157 కేడర్లలో మొత్తం 4,869 మంది ఉద్యోగులను బదిలీ చేసింది. బదిలీల్లో అత్యధికంగా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 2,258 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ విభాగాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటళ్లలో అవసరాలకు అనుగుణంగా డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని పునర్వ్యవస్థీక రించారు. త్వరలో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. ఎన్ఎంసీ నిర్దేశిరచిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి మెడికల్ కాలేజీలో అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా బదిలీలను నిర్వహించింది. అదే సమయంలో ఒకే హాస్పిటల్ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఒకేసారి బదిలీ చేస్తే రోగులకు అందే సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా బదిలీల పక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేసింది. పక్రియలో భాగంగా ఒకే స్టేషన్‌లో నాలుగు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు మాత్రమే బదిలీకి అవకాశం కల్పించింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పిస్తే జిల్లాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ విషయంలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను, జిల్లా కేంద్రాల్లోని టీచింగ్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తోంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవల్లో దాదాపు 90 శాతం సేవలను జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, మానవ వనరులను పెంచుతోంది. ఇదే వ్యూహంలో భాగంగా ఇటీవల నియామకాలు పొందుతున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందికి కూడా గ్రామీణ మరియు జిల్లా స్థాయి వైద్య సంస్థల్లోనే పోస్టింగ్‌లు ఇస్తోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది కొరత తగ్గడంతో పాటు ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లోని ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే పేషెంట్లకు రవాణా, ఇతర ఖర్చుల భారం ఉంటోంది. ఈ నేపథ్యంలో జిల్లాల్లోనే అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. బదిలీల పక్రియను పారదర్శకంగా, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం ద్వారా రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.


# మరో లవ్ స్టోరీ దివానా

హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.






# భారతీరాజా మృతికి మోడీ సంతాపం



ప్రముఖ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారతీయ సినిమా రంగంలో, ముఖ్యంగా తమిళ చిత్ర పరిశ్రమలో ఆయన ఒక దిగ్గజమని, తన అద్భుతమైన సృజనాత్మకతతో తమిళ సినిమా గమనాన్నే మార్చేశారని ప్రధాని కొనియాడారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో సంతాప సందేశాన్ని పంచుకున్నారు. భారతీరాజా గ్రామీణ జీవనాన్ని, పల్లెటూరి వాతావరణాన్ని వెండితెరపై ఆవిష్కరించిన తీరు అద్భుతమని, అది ఎప్పటికీ ప్రశంసనీయంగా నిలిచిపోతుందని మోదీ పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఓం శాంతి అంటూ ప్రధాని నివాళులర్పించారు.

# దురంధర్ బాగా నచ్చింది : పవన్ కళ్యాణ్

ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది. నేను 1987–1989లో షూటింగ్‌ల కోసం కశ్మీర్ వెళ్తుండేవాడిని. అప్పుడే అక్కడ గందరగోళాన్ని స్వయంగా చూశాను. కశ్మీరీ పండిట్లు పడిన బాధలను గమనించాను. ఎవరైనా గెట్‌అవుట్.. ఇక్కడినుంచి వెళ్లిపోండి అంటే నాకు నచ్చదు. దాన్ని భరించడం చాలా కష్టం. బహుశా 'బారాముల్లా'లో ఉన్న ఆ భావోద్వేగమే నాకు సినిమా నచ్చేలా చేసిందేమో' అని చెప్పారు.

# సింగీతం.. దర్శక భీష్మాచార్యులు

## సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి

తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్థుల గందరగోళాన్ని.. తమ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నాల్ని ఇందులో వినోదాత్మకంగా ఆవిష్కరించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.



# మీరే నా సర్వస్వం..సర్

## భారతీరాజాను తలచుకుంటూ రాధిక ఉద్వేగం



దిగ్గజ దర్శకుడు భారతీరాజా తో నటి రాధికకు విడదీయరాని అనుబంధం ఉంది. భారతీరాజాను తన గురువుగా భావించే రాధిక సందర్భం వచ్చినప్పుడల్లా ఆయనపై ఉన్న అభిమానాన్ని వెల్లడిస్తూనే ఉంటారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నానంటూ తాజాగా వరుస పోస్ట్‌లు పెట్టారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. 'మీరే నా సర్వస్వం..' అని రాసుకొచ్చారు. ఆయన లేరని తెలిసి తన హృదయం ముక్కలైందన్నారు. నన్ను తీర్చిదిద్దిన వ్యక్తులు ఇద్దరు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం వాళ్లే. ఒకరు నా తల్లి, మరొకరు నా గురువు భారతీరాజా. ఒక్క ఏడాదిలోనే వీళ్లిద్దరినీ నేను కోల్పోయాను. ఈ వేదనను మాటల్లో వివరించలేకపోతున్నాను. ఏం చెప్పాలో కూడా అర్థం కావడం లేదు. హృదయం బరువెక్కింది. నా బాధను అర్థం చేసుకుని, నాతో పాటు నిలబడి, అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. వారి జ్ఞాపకాలు, వారు నాకు నేర్పిన జీవిత పాఠాలు నాతో ప్రయాణిస్తూనే ఉంటాయని రాసుకొచ్చారు. ఇక సినీ వేడుకల్లో భారతీరాజా అంటే తనకు ఎంత ఇష్టమో చెప్పిన వీడియోను ఆమె పంచుకున్నారు. 'భారతీరాజా సర్.. మీరే నా సర్వసం. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అని క్యాప్షన్ పెట్టారు. రాధికను ఇండస్ట్రీకి పరిచయం చేసింది భారతీరాజానే. 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయథినిలే'తో దర్శకుడిగా మారిన ఆయన తన రెండో సినిమా 'కిళక్కే పొగమ్ రైల్'తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఆమెను స్టార్ హీరోయిన్‌గా తీర్చిదిద్దిన గురువుగా భారతీరాజాపై రాధికకు అపారమైన గౌరవం ఉంది. ఆయన కూడా తన విజయాల్లో రాధిక భాగమని ఎప్పుడూ చెప్పేవారు. ఇటీవల కూడా రాధిక ఆయన్ని కలవగా.. ఆమె నటించిన 'తాయ్‌కిళవి'కి నేషనల్ అవార్డు వస్తుందని ప్రోత్సహించారు. 'వస్తే మీ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె తన గురువుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రాధిక షేర్ చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి.



# బాలయ్య కొత్త చిత్రం.. ఎన్బీకె 111 టీజర్

గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. టాలీవుడ్ మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ బాలయ్య. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మాస్ సినిమా అంటే ఎలా ఉంటుందో.. ముద్దుల మావయ్యతో మాస్ హిట్ అందుకున్న బాలయ్య, లారీ డ్రైవర్ తో మాస్ కి పూనకాలు తెప్పించి సమరసింహారెడ్డితో ట్రెండ్ సెట్టర్ మారి గాడ్ ఆఫ్ మాస్ గా మారారు. అప్పటి నుంచి బాలయ్యలోని మాస్ హీరో ఆడియెన్స్‌ను అలరిస్తునే ఉన్నాడు. దర్శకులు బాలయ్య కోసం రాసుకున్న మాస్ కథలు ఎన్నెన్నో. అయితే కొందరు హీరోలకు మాస్ అంటే ఒక లిమిట్ ఉంటుంది. మాస్ సినిమాలు ఇక చాలు బాబు అనేలా ఉంటుంది. కానీ బాలయ్య విషయంలో అలా కాదు. ఇంతకంటే మాస్ ఏం చూపిస్తారులే అనుకునేలోపే.. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. మరి ఇంతకంటే మాస్ ఇంకేం ఉంటుంది అనుకుంటే.. వీరసింహారెడ్డిలో బాలయ్య చేసిన మాస్ తాండవానికి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక డాకు మహారాజ్ అయితే నెక్స్ట్ లెవల్ ఆఫ్ మాస్ మూవీ అని చెప్పడంలో ఎలాంటి డౌట్స్ అక్కర్లేదు. డేకేడ్ బెస్ట్ ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే ఇప్పటికి దాకు మహారాజ్ అనే చెప్పాలి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపిచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్–జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

# ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్



న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యా÷–టకెస్రగా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ప్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ– రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది.

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889